క్లుప్తంగా

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ఆమనగల్లు: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ నెల 18న లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ పీఆర్‌ఓ పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేత్ర పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని చూపు సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ



పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం: మండల పరిధి గడ్డమల్లయ్యగూడ శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన శనివారం వైభవంగా జరిగింది. బ్రహ్మ శ్రీ కొడకండ్ల శ్రీరామ చరణ్‌శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురనాథ్ రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీనువాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు సురేందర్ రెడ్డి, జంగయ్య, గ్రామస్తులు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

భక్తిభావంతో మానసిక ప్రశాంతత



స్వామివారి సన్నిధిలో భక్తులు

ఆమనగల్లు: ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తలకొండపల్లి సింగిల్‌విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధి రామకృష్ణాపురం గ్రామం బురుజుగడ్డ శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, నాయకులు రాజశేఖర్ రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కోటిరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బారికేడ్ల అందజేత



బారికేడ్లు అందజేస్తున్న డా.శారద

ఆమనగల్లు: పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు శ్రీ లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్వాహకురాలు డా.శారద.. శనివారం ఆమనగల్లు ఎస్‌ఐ వెంకటేశ్‌కు నాలుగు బారికేడ్లను అందజేశారు.

కమలనాథులకు సన్మానం



పార్టీ శ్రేణులను సన్మానిస్తున్న నాయకులు

ఆమనగల్లు: బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యవర్గంలో వివిధ పదవులు పొందిన నాయకులను శనివారం ఆ పార్టీ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నర్సింహ, ప్రధాన కార్యదర్శి నర్సింహ, కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యుడు లక్ష్మణ్‌లను సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీశైలం యాదవ్, కృష్ణయాదవ్, జానయ్య, నరేశ్‌చారి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు టీచర్లను గుర్తించాలి

ఆమనగల్లు: ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వం గుర్తించాలని ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. తమను గుర్తించి.. సెప్టెంబర్ 5న నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం రోజున సన్మానించాలని కోరారు. ఇందులో అసోసియేషన్ మండల ఉపాధ్యక్షుడు నరేశ్, ప్రధాన కార్యదర్శి నరేందర్, సభ్యులు నజీర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లు.. అవస్థల ప్రయాణం



దిల్వార్‌ఖాన్ పల్లి గ్రామానికి వెళ్లే రహదారి దుస్థితి

చినుకు పడితే చిత్తడి..
- మట్టి మార్గాలతో ప్రజల ఆందోళన
- కాలి నడకన వెళ్లలేని దుస్థితి

మాడ్గుల: పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు. అవి అభివృద్ధి చెందితేనే దేశం బాగుంటుంది. గ్రామాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మన పాలకులు పదేపదే విన్నవిస్తున్నప్పటికీ.. వాస్తవ రూపం అందుకు విరుద్ధంగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్లు దాటినా.. ఇప్పటికీ కొన్ని గ్రామాలకు కనీసం రోడ్డుమార్గం సరిగా లేని దుస్థితి. ఎన్నో ప్రభుత్వాలు మారాయి. పాలకులు మారారు. కానీ గ్రామాల తలరాత మారడం లేదని పలువురు పేర్కొంటున్నారు. అందుకు నిదర్శనం మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి అనుబంధ గ్రామమైన దిల్వార్‌ఖాన్ పల్లి, యాచారం మండలం కొత్మోనిబాయి గ్రామాలు. ఈ ఇరు గ్రామాలకు వెళ్లే మార్గాలు పూర్తిగా మట్టివే. ఇవి చినుకు పడితే చిత్తడిగా మారి కనీసం కాలినడక వెళ్లలేని దుస్థితి. పూర్తిగా గుంతలు ఏర్పడి, వాటిల్లో నీరు నిలిచి.. అధ్వానంగా మారాయని వాపోతున్నారు. ద్విచక్ర తదితర వాహనాల్లో ప్రయాణం చేయాలంటే భయంగా ఉందని పేర్కొంటున్నారు. మిగతా కాలంలో ఎలా ఉన్నా.. వానాకాలంలో కష్టాలు చెప్పలేనివని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై పాలకులు, అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి రవాణా మార్గంను మెరుగు పర్చాలని ప్రజలు కోరుతున్నారు.

బురదమయం.. నడవాలంటే భయం

యాచారం: ప్రస్తుత వర్షాలతో రోడ్డంతా బురదమయంగా మారింది. కనీసం కాలి నడకన వెళ్లలేని దుస్థితి నెలకొంది అని కొత్మోనిబాయి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చినుకు పడితే రోడ్డంతా చిత్తడిగా మారి, గ్రామానికి రాకపోకలు నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. ఇదే విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. అధికారులు స్పందించి వెంటనే బీటీరోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వీరికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య మద్దతు తెలిపారు.



బురదలో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

వైభవంగా మహేశ్వరస్వామి బోనాలు



ఊరేగింపుగా స్వామివారి సన్నిధికి వెళ్తున్న భక్తజనం

కడ్తాల్: కంత మహేశ్వరస్వామి బోనాల పండుగ గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం వైభవంగా జరిగింది. నెత్తిన బోనంతో మహిళలు మండల కేంద్రంలోని ప్రధాన వీధులు గుండా ఊరేగింపుగా డప్పుచప్పుళ్లతో స్వామివారి సన్నిధికి చేరుకున్నారు. నైవేద్యంగా బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలతో పల్లెలు పచ్చగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా యువకుల నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంఘం నాయకులు యాదయ్యగౌడ్, మాలే మల్లేశ్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, రమేశ్‌గౌడ్, వెంకటయ్య గౌడ్, ఎం. వెంకటయ్యగౌడ్, గణేశ్‌గౌడ్, కేశవులుగౌడ్, మల్లేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, మహేందర్‌గౌడ్, రావుల రమేష్‌గౌడ్, అంజయ్య, చిన్నా, శ్రీరాములుగౌడ్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకుల పూజలు

కడ్తాల్: మండల కేంద్రంలో కాటమయ్య(కంత మహేశ్వరస్వామి) బోనాల ఉత్సవాలలో భాగంగా శనివారం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాంచందర్‌నాయక్, భిక్షపతి, లాయక్ అలీ, రాములు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, గౌడ సంఘం పెద్దలు, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సత్యం యాదవ్, భిక్షపతి, దేవేందర్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, జంగయ్య, కేశవులు, శ్రీరాములు, వెంకటయ్య, కృష్ణ, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

ఆమనగల్లు: వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ నాయకులు అన్నారు. దివంగత నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి నర్సింహ, ఉపాధ్యక్షుడు నర్సింహ, కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు లక్ష్మణ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు కృష్ణగౌడ్, శేఖర్‌రెడ్డి, విష్ణుచారి, శ్రీశైలంయాదవ్, కృష్ణయాదవ్, జానయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు బొడ్రాయి ప్రతిష్ఠ

హయత్‌నగర్: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్వగ్రామం తొర్రూర్‌లో సోమవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన జరగనుందని రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ రేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి శనివారం తెలిపారు. శుక్రవారం బొడ్రాయిని గ్రామంలో ఊరేగించామని, శనివారం పూజలు చేశామని చెప్పారు. ఆదివారం యాగశాల ప్రవేశం, ప్రత్యేక పూజలు, జపములు, హోమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 6.38 గంటలకు యంత్ర ప్రతిష్ఠాపనలో నాభిశిల స్థాపన కార్యక్రమం అనంతరం బోనాల సమర్పణ ఉంటుందన్నారు. మంగళవారం గ్రామ దేవత రేణుకా ఎల్లమ్మకు బోనాలను సమర్పిస్తామని రాంరెడ్డి వివరించారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు.

కేంద్రం నిధులతోనే అభివృద్ధి

కందుకూరు: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుడు కృష్ణగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధి జైత్వారంలో సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటి ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల నుంచి పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. వృద్ధులు, వితంతువులకు పింఛన్లు ఇస్తుందని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని ప్రజలను కోరారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగిరేలా చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో ముచ్చర్ల ఎంపీటీసీ మాజీ సభ్యుడు మల్లేశ్, బీజేపీ మండల కార్యదర్శి రఘునందన్, చంద్రారెడ్డి, కుమ్మరి నరసింహ, నవీన్, మధు, నరేంద్ర ముదిరాజ్, ఆంజనేయులు, పాండు, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

కొర్వి కృష్ణస్వామికి నివాళి

కందుకూరు: ముదిరాజ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, హైదరాబాద్ తొలి మేయర్ కొర్వి కృష్ణస్వామి 132వ జయంతిని పురస్కరించుకొని ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో శనివా రం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్‌కు ఎనలేని సేవలు అందించిన ఆయన జయంతిని అధికారికంగా నిర్వహి ంచాలని ఈ సందర్భంగా ముదిరాజ్ స ంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పిట్ట ల పా ండుముదిరాజ్, గౌరవ అధ్యక్షుడు కాకి రాములుముదిరాజ్, జనరల్ సెక్రటరీ కొర్వి సురేందర్‌ముదిరాజ్, మత్స్యశాఖ అధ్యక్షుడు పి.లింగం ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత

మంచాల: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి ఆరుట్ల గ్రామంలో మహారాజ్ యువజన సంఘం భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, నాయకులు సురేష్, కృష్ణ, బుగ్గ రాములు, శివకుమార్, మల్లేశ్, ఐలయ్య, యాదయ్య, రాజు, శ్రీశైలం, నాగరాజ్, శంకరయ్య, వెంకట్‌రెడ్డి, పవన్, ప్రశాంత్, లింగం, సత్తయ్య పాల్గొన్నారు.

నేడు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



దేవతామూర్తులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం చెరువు కట్ట కింద ఓ రాతికి స్వయంభువుగా వెలసిన శ్రీ వీరభద్ర భద్రకాళి దేవతామూర్తుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం పార్వతీ పరమేశ్వర కల్యాణ వేడుకలను నిర్వహించనున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం గణపతిపూజ, నవగ్రహ మండపారాధన, హోమం, గజారోహణం, రుద్రాభిషేకం, 11.45 గంటలకు కల్యాణం, సాయంత్రం 4.30 గంటలకు సేవ(ఊరేగింపు) నిర్వహిస్తామని పేర్కొన్నారు. వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

108 వాహనంలో ప్రసవం

అబ్దుల్లాపూర్‌మెట్: ఓ నిండు గర్భిణీ 108 వాహనంలో ప్రసవించింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కొహెడలో నివసిస్తున్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన జితిన్ భార్య పారుల్ నిండు చూలాలు. శనివారం పురిటినొప్పులు రావడంతో అంబులెన్స్‌లో కోఠిలోని ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలో నొప్పులు ఎక్కువై పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని, వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిలో చేర్పించామని 108 వాహన టెక్నీషియన్ ఎస్‌కె అమ్జద్, డ్రైవర్ రాముడు తెలిపారు.



తల్లికి బిడ్డను అందజేస్తున్న వాహన సిబ్బంది

కాంగ్రెస్‌తోనే ప్రజలకు న్యాయం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గౌడసంఘం నాయకులు

ఆమనగల్లు: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ పరిధికి చెందిన పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం నగరంలోని తన నివాసంలో బాధితులకు ఆయన అందజేసి మాట్లాడారు. సీఎంఆర్‌ఎఫ్ పథకం పేదలకు వరంగా మారిందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జగన్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావ్, వెంకటేశ్, సూదిని శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఆమనగల్లు పట్టణంలో ఈ నెల 17న కంత మహేశ్వరస్వామి బోనాలకు హాజరు కావాలని కోరుతూ.. ఎమ్మెల్యే కసిరెడ్డికి పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, గౌడసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అల్లాజీగౌడ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఇందులో సంఘం నాయకులు గంగా రవిగౌడ్, యాదయ్య, నిరంజన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

గిజిగాడి గూళ్లు కనువిందు



చింత చెట్టుకు వేళాడుతున్న గిజిగాడి గూళ్లు

కడ్తాల్: గిజిగాడి గూళ్ల చెట్టుకు వేళాడుతూ అందంగా కనిపిస్తున్నాయి. కనువిందు చేస్తున్నాయి. పక్షులు తమనుతాము రక్షించుకోవడానికి, పాముల నుంచి తమ గుడ్లు, పిల్లల రక్షణకు ఎంతో నేర్పుతో నైపుణ్యం ప్రదర్శించి, గడ్డి పరకలు తదితర వాటితో గూళ్లను నిర్మించుకుంటాయి. గూళ్లు ఎక్కువగా చెరువు వద్ద దర్శనమిస్తుంటాయి. లేదా బావుల్లో, చెట్ల కొమ్మలకు కనిపిస్తుంటాయి. మండల కేంద్రం సమీపంలో కడ్తాల్ నుంచి ముచ్చర్ల వెళ్లే అడ్డదారిలో ఓ వ్యవసాయ పొలం వద్ద చింత చెట్టుకు వేళాడుతున్న సుమారు 70 గిజిగాడు గూళ్లు అబ్బురపరుస్తున్నాయి. వీటిని చూసిన వారికి 'పిట్ట చిన్నది కళాత్మక నైపుణ్యం పెద్దది' అనిపించడంలో అతిశయోక్తిలేదు. గిజిగాడి నేర్పరితనం చూస్తే.. నేటి కంప్యూటర్ యుగంలో మానవుడికి కూడా సాధ్యం కాదేమో అనిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ.. గిజిగాడి గూళ్లు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రుద్రకుమార్

ఇబ్రహీంపట్నం రూరల్: కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రుద్రకుమార్ డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఆరోపించారు. డ్రైవర్లకు వ్యతిరేకంగా చట్టాలను తీసుకురావడం సిగ్గుచేటన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.రాముగౌడ్, ప్రధాన కార్యదర్శిగా బలరాంగౌడ్, ఉపాధ్యక్షులుగా కృష్ణలను నియమించారు. కార్యక్రమంలో సీఐటీయూ కన్వీనర్ నర్సింహ పాల్గొన్నారు.

వైభవంగా చప్పన్ భోగ్

109 వంటకాలతో కృష్ణుడికి నైవేద్యం



వేడుకల్లో కౌన్సిలర్ నాయిని రజని తదితరులు

ఇబ్రహీంపట్నం: శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శనివారం చప్పన్ భోగ్ వేడుకలను మాజీ కౌన్సిలర్ నాయిని రజని నివాసంలో వైభవంగా నిర్వహించారు. కన్నయ్యకు ఇష్టమైన 109 రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. కోరిన కోరికలు కృష్ణుడు తీరుస్తాడని, ఆ విశ్వాసంతోనే ఏడేళ్లుగా వేడుకలను నిర్వహిస్తున్నామని నిర్వాహకురాలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భగవాన్‌ను ప్రత్యేకంగా పూజించి, హారతి ఇచ్చి, నైవేద్యం సమర్పిస్తామని, అనంతరం తొట్టిలో (ఉయ్యాలలో) వేస్తామని తెలిపారు. కాగా నార్త్ ఇండియాలో ఈ వేడుకలను ఎక్కువగా నిర్వహిస్తారు.

సర్దార్‌పటేల్ యువజన సంఘం కమిటీ ఎన్నిక

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల సర్దార్‌పటేల్ యువజన సంఘం నూతన కమిటీని శనివారం ఆ సంఘం భవనంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పులియోజు వెంకటాచారి, ఉపాధ్యక్షుడిగా లింగం తిరుమలేష్, ప్రధాన కార్యదర్శిగా పాల్వాయి నవీన్, సంయుక్త కార్యదర్శిగా ఉప్పునూతల వెంకటేశ్, కోశాధికారిగా లింగం వికాస్, సంస్కృతిక కార్యదర్శిగా పాల్వాయి సత్యనారాయణ, ఉత్సవ కార్యదర్శిగా తూళ్ల ఉదయ్ కర్ణ, కార్యనిర్వహణ కార్యదర్శిగా కందిరీగల విజయ్, క్రీడా కార్యదర్శి కాసుల శివకుమార్, వ్యాయామశాల కార్యదర్శిగా గున్నాల మల్లేశ్, సోషల్ మీడియా కన్వీనర్‌గా గున్నాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కర్రె శ్రీకాంత్, ఎరుకల హరిప్రసాద్, అనెమోని అకిల్, లింగం వేణు, ఉప్పునూతల దినేశ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువజన సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.



ఇబ్రహీంపట్నం: కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిన్నారులు గోపికలు, కృష్ణుడి వేషధారణతో సందడి చేశారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



వాలీబాల్ ఆడుతున్న బాలికలు

- చదువుతో పాటు ఆటల్లో రాణించాలి
- టోర్నీ ప్రారంభోత్సవంలో వక్తలు

ఇబ్రహీంపట్నం రూరల్: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బీఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి అన్నారు. శనివారం ఉప్పరిగూడ ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కొనకట్ట వద్ద కబడ్డీ, వాలీబాల్, ఖోఖో టోర్నీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు, యువత ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ పెనుభూతమని, ఆత్మవిశ్వాస లోపం, సరైన మార్గదర్శకత్వం లేకపోవడంతో ఒత్తిడికి లోనై.. మత్తుకు బానిసగా మారుతున్నారని తెలిపారు. తద్వారా ఆరోగ్యం, విద్య, కుటుంబం సమాజంపై ప్రభావం చూపుతుందని చెప్పారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యసనాల బారిన పడకుండా.. విద్యపై దృష్టి పెట్టాలని, దాంతో పాటు క్రీడలకు సమయం ఇవ్వాలని స్పష్టం చేశారు. ముగింపు కార్యక్రమానికి సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ రానున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సూర్యతేజ, నర్సింహారెడ్డి, రామ్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, గోపాల్, శ్రీరామ్ యాదవ్, మోహన్, అజయ్, వెంకటేశ్, సురేందర్, బోసుపల్లిహరి, సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్లు సుశీల, రాజు, పుణ్యశ్రీ, రమేష్, పీఆర్‌టీయూ సంఘం బాధ్యుడు పరమేష్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.